# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023

MAHABUBABAD

పేజీలు : 12
PAGES




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్.. జోకర్..

### బ్లాక్‌మెయిల్ చరిత్ర అతడిది..

- రేవంత్‌రెడ్డి కాదు.. రేటెంతరెడ్డి..డబ్బులకు సీట్లు అమ్ముకున్న వ్యక్తి
- ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం..
- ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి... ఆమెకు గుణపాఠం తప్పదు
- బీఆర్‌ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి

2

'ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో వందల కోట్లకు టికెట్లు అమ్ముకున్న బ్రోకర్.. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసే రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ప్రజలకు మాయమాటలు చెబుతూ జోకర్‌లా వ్యవహరిస్తున్నడు.. వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలన్న వ్యక్తి ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం..' అని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం పాలకుర్తిలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ భూకబ్జాలకు పాల్పడే రేవంత్‌రెడ్డి తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. *-పాలకుర్తి రూరల్, నవంబర్ 9*



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, చిత్రంలో ఎంపీ కవిత

## కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం

*గత పాలకులు వారిని ఓటుబ్యాంకుగా వాడుకొని వదిలేశాయి..*

- స్వరాష్ట్రంలో వారి సంక్షేమానికి పెద్దపీట
- 10 శాతం రిజర్వేషన్‌తో పెరిగిన ఉపాధి అవకాశాలు
- 11న రాష్ట్రస్థాయి గిరిజన ఆత్మగౌరవ సభ
- వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలి
- మంత్రి సత్యవతిరాథోడ్

12లో

సీఎం కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగమని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆమె ఎంపీ కవితతో కలిసి మాట్లాడారు. గత పాలకులు గిరిజనులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేశాయని, వారి అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి స్వయం పాలన అందజేసి వారి కలను సాకారం చేశారని అన్నారు. ఈ నెల 11న రాష్ట్రస్థాయి గిరిజన ఆత్మగౌరవ సభను శామీర్‌పేట్‌లో నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు హాజరవుతున్నారని తెలిపారు. గిరిజనులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. *-మహబూబాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ)*



ఇల్లెందులో నామినేషన్ వేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ

## మరోసారి సేవ చేసే అవకాశం ఇవ్వండి

- మీ అభిమానాన్ని మరువలేను : ఎమ్మెల్యే హరిప్రియానాయక్
- ఇల్లెందు పట్టణంలో బీఆర్‌ఎస్ భారీ ర్యాలీ
- చీమల దండులా కదిలొచ్చిన జనం.. నామినేషన్ వేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి

12లో



పెనుగొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

## కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు

- ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- బీఆర్‌ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- సీఎం కేసీఆర్‌తోనే రైతుల అభివృద్ధి
- మళ్లీ అధికారంలోకి రాగానే రూ.400 గ్యాస్, పింఛన్లు పెంపు
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

12



రామానుజపురంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో రెడ్యానాయక్

## గ్యారెంటీలకు వారెంటీ లేదు

- కాంగ్రెస్‌ను నమ్మితే అంధకారమే..
- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి
- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..
- బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

12వ పేజీలో..